పత్రికాప్రకటన                                   కాకినాడ, సెప్టెంబర్ 12, 2018.

రాష్ట్ర వ్యాప్తంగా మలేరియా, డెంగ్యూ వ్యాధులు ప్రబలుచున్నందున వాటిపై ప్రజలకు అవగాహన కల్పించటడం జరుగుతుందని దీనిని అందరు వినియోగించుకోవాలని కాకినాడ నగర మేయర్ సుంకరపావని తెలిపారు. బుధవారంనాడు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో దోమలపై దండయాత్ర ర్యాలిని మేయర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ సుంకరపావని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మలేరియా డెంగ్యూ వ్యాధులు ప్రబలకుండ తీసుకోవలసిన చర్యలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఆరుగురు సభ్యులతో ఒక బృందం చొప్పున ఆరు బృందాలు ఏర్పాటు చేసి డెంగ్యూ జ్వరాలమీద సదస్సులు నిర్వహించి అవగాహన కల్పిస్తామన్నారు. మన పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం ముఖ్యమని తద్వారా అంటువ్యాధులు దరిచేరవన్నారు. పరిసరాలను పరిశుభ్రతతోపాటు నీటి నిల్వలు వుండడం ద్వారా దోమలు ప్రబలుతాయని, దోమలను అరికడ్డడంలో అందరు సహకరించాలన్నారు. దోమలపై దండయాత్ర కార్యక్రమం ప్రభుత్వం ప్రతిసంవత్సరం నిర్వహిస్తుందని దోమల నివారణకు చర్యలు చేపడ్డడం జరుగుతుందన్నారు. మురికి కాలువలలో చెత్త వేయరాదని, దోమల నివారణకు ఫ్యాగింగ్, స్ప్రేయింగ్ చేయడం జరుగుతుందని మేయర్ చెప్పారు. మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె.రమేష్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు ప్రబలకుండ ర్యాలిని నిర్వహించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. మలేరియా డెంగ్యూ వ్యాధుల బారిన పడకుండా వారి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన చెప్పారు. ప్రజారోగ్యం మెరుగుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఇళ్లల్లో వాడిన చెత్తను రోడ్లు మీద వేయకూడదని మున్సిపల్ కార్మికులు వచ్చినప్పుడు అందజేయలన్నారు. వాడేసిన కొబ్బరిబొండాలు, టైర్లులలో నీరు నిలువలుంచకూడదని, వాటిని దూరంగా వేయాలని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ అదనపు కమీషనర్ పి.సత్యవేణి, కార్పొరేటర్ ఎం.నాగసూర్యదీపిక, అధికారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖచే జారీ)